keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం 03, మార్చి, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచడం దారుణం

ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



2 లో

# సామాన్యుడిపై .. గుది బండ



3 లో

## చిరు వ్యాపారులపై మోయలేని భారం ధరలు తగ్గించాలి...

ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

గ్యాస్ ధరలు అమాంతంగా పెంచడం వల్ల సామాన్యులపై తీరం భారం పడుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పీసీసీ మెంబర్ ఖమ్మం నియోజకవర్గం మహమ్మద్ జావిద్ పాల్గొని మాట్లాడారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కమర్షియల్ గ్యాస్ ధరను ఒక్కసారిగా రూ. 350 పెంచడం వల్ల చిన్నిచిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ముఖ్యంగా చిన్నచిన్న టిఫన్ సెంటర్లు నడుపు కునే వారు.. తీవ్ర ఇబ్బందులు ఎదరవుతాయని అన్నారు. ఇప్పటికే ప్లేట్ టిఫిన్ ధర రూ. 30 ఉంటే.. పెరిగిన ధరల వల్ల.. అది రూ. 40కో లేక రూ. 50 కో చేరుతుందని అన్నారు. అలాగే గ్రుహ వినియోగదాలు గ్యాస్ ధరను పెంచడం సామాన్యులు, పేదలపై తీరని భారం మోపుతుందని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకూ కాంగ్రెస్ కార్యకర్తలె ర్యాలీ నిర్వహిం చారు.

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2, కెరటం న్యూస్

## అంగన్ వాడీలను టీచర్లుగా గుర్తించాలి





4 లో



5 లో

## నిర్దేశిత లక్ష్యాలకనుగుణంగా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలి

కలెక్టర్ వి.పి.గౌతమ్

# గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచడం దారుణం

**న్యూఢిల్లీ / హైదరాబాద్ / ఖమ్మం, కెరటం న్యూస్**

పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించి, పేద ప్రజలను భారాల నుంచి కాపాడాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డూ అదుపూ లేకుండా ఇబ్బడి ముబ్బడిగా ప్రజలపై భారాలు మోపటమేమిటని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజలు ఈ భారాలను ఎంతకని మోస్తారని, కేంద్ర పాలన పట్ల ప్రజల్లో ఓపిక నశించిందన్నారు. ప్రధాని మోదీ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలు పెంచి, మహిళలకు కానుకగా అందించారని అన్నారు. కేంద్రం అనుసరిస్తున్న తప్పుడు నిర్ణయాల వల్ల సామాన్యులు కుదేలవు తున్నారని అన్నారు. పేద వర్గాల వారు మళ్ళీ కట్టెల పొయ్యిలు వాడాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇప్పటికే పెరిగిన ధరలతో గ్యాస్ బండకు వేలాది రూపాయలు ఖర్చు చేయలేక కట్టెల పొయ్యిల వైపు దృష్టి మళ్ళించారని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని నామ ప్రశ్నించారు. ఎనిమిదేళ్ల క్రితం సిలిండర్ ధర రూ.460 ఉంటే ఇప్పుడు దాదాపు రూ. 1200లకు చేరుకుందన్నారు. బడా పెట్టుబడిదారులకు దేశాన్ని దోచిపెడుతున్న మోదీ ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచుకుంటూ పోతూ సామాన్యుల జీవితాలను రోజు రోజుకు దుర్భరం చేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజాకంతక బీజేపీకి ఓటుతో తగిన గుణపాఠం నేర్పాలని అన్నారు.



ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఇప్పటికే పెద్ద ఎత్తున పెరిగిన నిత్యావసర ధరలతో అతలాకుతలం అవుతూ మానసికంగా నలిగిపోతున్న ప్రజలపై మళ్ళీ గ్యాస్ బండ బారాన్ని మోపడం దారుణమన్నారు. కేంద్రం చర్యల వల్ల సామాన్యులు వంట చేసుకుని, తినే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. మాటి మాటికి గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతే పేద, మధ్య తరగతి ప్రజలు ఎలా బతుకుతారని కేంద్రాన్ని నిలదీశారు. మహిళలంతా ఐక్యమై మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించితే తప్పా ప్రజలు బతికే పరిస్థితి లేదన్నారు. ఒక వైపు ఉజ్వల పథకం పేరుతో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి, మరో వైపు ధరలు పెంచడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు నామ స్పష్టం చేశారు. కొండెక్కిన గ్యాస్ ధరలు దిగొచ్చేంత వరకు రోడ్ల మీదకు వచ్చి ప్రజలు ఉద్యమించాలన్నారు. ప్రజలు ప్రతిఘటించకపోతే కేంద్రం ఇలా ధరలను మళ్ళీ మళ్ళీ పెంచుకుంటూ పోతూనే ఉంటుందని నామ పేర్కొన్నారు.

**పెంచిన ధరలను తక్షణం తగ్గించాలి**
**పెరిగిన ధరలతో దుర్భరమవుతున్న ప్రజల బతుకులు**
**మహిళలకు మళ్లీ కట్టెలపొయ్యే దిక్కాయే ...**
**ప్రజా కంఠక బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలి**
**ప్రజా వ్యతిరేక చర్యలను గట్టిగా ప్రతిఘటించాల్సిందే..**
**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు పిలుపు**

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మేయర్



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం నగరం 54వ డివిజన్ వీడిఓస్ కాలనీ నందు కంటి వెలుగు శిబిరాన్ని గురువారం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని నివారించదగ్గ అందత్వ రహిత రాష్ట్రం దిశగా రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులపాటు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి పేదవాడికి కంటి చూపు అందించాలని ఉద్దేశంతో జిల్లాలో 55 బృందాలను ఏర్పాటు చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దూరపు చూపు, దగ్గర చూపు పరీక్షలు ఉచితంగా చేయబడతాయని, రీడింగ్, సైట్ సంబంధించిన కళ్లద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగపర్చుకొని తమ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలలో కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన కళ్లజోళ్లను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, వైద్యులు శిరీష, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, స్పెషల్ ఆఫీసర్. శ్రీనివాస్, బత్తుల మురళి, తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి గుడిసెలు తగలబెట్టడం దారుణం

**తీవ్రంగా ఖండించిన ఆదివాసి సంక్షేమ పరిషత్తు డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర, టిడిపి మండల అధ్యక్షులు కొమరం దామోదరరావు**

**కెరటం న్యూస్ మార్చి 2 దుమ్ముగూడెం**

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో గత కొన్ని నెలల నుండి ఇంటి స్థలం కోసం గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఆదివాసులను అర్ధాంతంగా రెవెన్యూ పోలీస్ యంత్రాంగం ధైర్యంగా పట్ట పగలు ఆదివాసీలను ఆదివాసి గుడిసెలను ఢీకొట్టడానికి ధైర్యం చేయలేక దొంగ చాటుగా బుధవారం రాత్రి తెల్లవారుజామున ఆదివాసుల గుడిసెలను బ్లేడ్ ట్రాక్టర్లతో చెల్లాచెదురు చేసి వాటికి నిప్పు అంటించి కొంతమంది ఆదివాసి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణం అని వారు మండిపడ్డారు పోలీసులు రెవెన్యూ అధికారులు చేపట్టిన ఈ చర్య రౌడీలు గుండాలు చేసిన పనిలా ఉందని ఎదగ చేశారు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు హక్కు ఉండబట్టే ఆదివాసి ప్రజలు గుడిసెలు వేసుకొని తల దాచుకుంటున్నారని



రాజ్యాంగంలో ఆదివాసులకు కలిపించబడ్డ చట్ట ప్రకారం గుడిసెలు వేసుకు ఉంటున్నారన్న విషయాన్ని అధికారులు గమనించాలని అన్నారు కొంతమంది గిరిజనేతర బడా బాబులకు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు కొమ్ము కాస్తూ పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు తొత్తులుగా పనిచేస్తున్నారని ఆగ్రహించారు చట్టపరంగా అధికారులు అధికారులు చర్యలు చేపట్టి వలసి వస్తే పట్టపగలే వచ్చి ఖాళీ చేయించొచ్చు కదా వారు అధికారులు ప్రశ్నించారు కోర్టు ఆర్డర్లలో ప్రజలు నివాసం ఉంటున్న గుడిసెలలో దౌర్జన్యంగా నిప్పు అంటించి తగలబెట్టమని జెసిబి లతో బ్లేడు ట్రాక్టర్లతో తొక్కించమని ఉందా అని వారు ప్రశ్నించారు దొంగల్లా వచ్చి రాత్రిపూట ఆదివాసి గిరిజనులైన పేదలు వేసుకున్న గుడిసెలను చల్లా చెదురు చేయడం అనేది రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహించారు భద్రాచలం ఏజెన్సీ అధికారి అయిన ఐ టి డి ఏ పీవో ఈ దుర్మార్గం పై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అర్ధరాత్రి అరెస్టు చేసిన ఆదివాసులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు

# మానుగట్ట గ్రామానికి సందర్శించిన ఎంపీపీ రేసు లక్ష్మి అధికారుల బృందం

**కెరటం న్యూస్ మార్చి 2 దుమ్ముగూడెం :**

మండల పరిధి మారుమూల వలస ఆదివాసీ గ్రామమైన మానుగట్ట గ్రామాన్ని దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి ఎంపీడీవో చంద్రమౌళి వివిధ శాఖల అధికారులు సిబ్బంది గురువారం సందర్శించారు గత అనేక సంవత్సరాలుగా ఈ గ్రామంలో మౌలిక వసతులు లేక ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామస్తుల నుండి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చేసేందుకు ఎంపీపీ రేసు లక్ష్మీ అధ్యక్షతన గ్రామంలో చింతచెట్టు ఆవరణలో ముందుగా గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామానికి విద్యుత్ సౌకర్యం రోడ్డు సౌకర్యం కల్పించాలని అంగన్వాడి భవన నిర్మాణం చేపట్టాలని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సాగునీటి చెరువులు నిర్మాణం చేపట్టాలని గ్రామానికి చెందిన పలు సమస్యలు ప్రజాప్రతినిధుల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు అనంతరం ఎంపీపీ రైతులక్ష్మి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆయా గ్రామ ప్రజల మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ అధికారుల బాధ్యత అని సత్వరం గ్రామస్తులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి స్తామని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి తో పాటు ఎంపీ ఓ ముత్యాలరావు పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రేణుక రెడ్డి ఐసిడిఎస్ సిడిపిఓ సలోమీ పి ఆర్ ఆర్ డబల్ ఎస్ విద్యుత్ శాఖ ఏఈలు ఎంఆర్పి ప్రభాకర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అంగన్వాడి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# సామాన్యుడిపై గ్యాస్ బండ

## చిరు వ్యాపారులపై మోయలేని భారం ధరలు తగ్గించాలి... ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 2, కెరటం న్యూస్**

గ్యాస్ ధరలు అమాంతంగా పెంచడం వల్ల సామాన్యులపై తీరం భారం పడుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పీసీసీ మెంబర్ ఖమ్మం నియోజకవర్గం మహమ్మద్ జావిద్ పాల్గొని మాట్లాడారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కమర్షియల్ గ్యాస్ ధరను ఒక్కసారిగా రూ. 350 పెంచడం వల్ల చిన్నిచిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.



ముఖ్యంగా చిన్నచిన్న టిఫన్ సెంటర్లు నడుపుకునే వారు.. తీవ్ర ఇబ్బందులు ఎదరవుతాయని అన్నారు. ఇప్పటికే ప్లేట్ టిఫిన్ ధర రూ. 30 ఉంటే.. పెరిగిన ధరల వల్ల.. అది రూ. 40కో లేక రూ. 50 కో చేరుతుందని అన్నారు. అలాగే గ్రుహ వినియోగదాలు గ్యాస్ ధరను పెంచడం సామాన్యులు, పేదలపై తీరని భారం మోపుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గ్యాస్ ధర రూ. 350 నుంచి రూ. 400 మధ్యలో ఉండేదని అన్నారు. అప్పట్లో ధర పెరిగితే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, డాక్టర్ రాజశేఖర్ రెడ్డిగారు రూ. 50 సబ్సిడీ ఇచ్చి ప్రజలను ఆదుకున్నారని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపుగా రూ.750 పైనే పెంచి పేదలను దోచేస్తోందన్నారు. కేసీఆర్ సర్కార్ కు పేదలను ఆదుకోవాలన్ని కనీస ఇంగితం లేక.. ధరలను మరింత పెంచేతోందని అన్నారు. కొత్తగా సబ్సిడీ ఇచ్చేది లేక.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీని కూడీ ఎత్తేసిందని మండిపడ్డారు. పీసీసీ అద్యక్షుడు రేవంత్ రెడ్డిగారు చెబుతున్నట్లు.. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. గ్యాస్ ధరలను





సామాన్యులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం పనిచేస్తుందని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మహమ్మద్ జావేద్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకూ కాంగ్రెస్ కార్యకర్తలె ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఏలూరి రజని, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బోయిన వేణు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు,మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, సయ్యద్ హుస్సేన్, భోజడ్ల సత్యనారాయణ, బిహెచ్ రబ్బానీ, నూకారపు వెంకటేశ్వర్లు, నగర కాంగ్రెస్ మైనారిటీ, ఓబీసీ, %×చీఖజ% అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు, జహీర్, సత్యాల వెంకటేశ్వర్లు, గౌస్, మహమూద్, ముజాహిద్దీన్, రుకముద్దీన్, వాసిమ్, అవేజ్, గాధర్ బాబు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అంజనీకుమార్, బచ్చలకూర నాగరాజు, దివ్య, పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ బంధు ప్రకటించాలి

## 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి : ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

**ఖమ్మం, ఫిబ్రవరి 2, కెరటం న్యూస్**

రాష్ట్రంలో మైనార్టీలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఖమ్మం నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ 2014 ఎన్నికల సమయంలో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తాను.. చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇస్తామని లక్షలాది దరఖాస్తులు తీసుకుని తూతూమంత్రంగా కొద్దికే లోన్లు ఇవ్వడంపైనా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమ శాఖకు ఒక ముస్లిం మంత్రిని నియమించకపోడంతోనై మైనార్టీలపై కేసీఆర్ కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమతుందని అన్నారు. కార్పోరేషన్ లోన్లతో మైనార్టీలకు పెద్దగా ఒరిగేదేమీ లేదని.. మైనార్టీల సంక్షేమం కోసం మైనార్టీ బంధు






ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మైనార్టీ బంధు ప్రకటించేదాకా.. పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మైనార్టీలపై చూపుతున్న వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల వివక్షకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ సహా ఖమ్మం సిటీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బేగ్, సయ్యద్ మహమ్మద్, సయ్యద్ జహీర్, త్రీ టౌన్ మైనారిటీ చైర్మన్ ఎస్ కే ఇబ్రహీం, మొహమ్మద్ అహ్మద్ మొహమ్మద్ షారుక్, ఎస్ కే రియాజ్, సయ్యద్ ఫరీద్, ఎస్ కె ఖలీల్, ఎస్కే సుభాని, ఎస్కే మౌలాలి పాల్గొన్నారు.

# బీజేపీ,టీఆర్ఎస్ గిరిజనుల వ్యతిరేక ప్రభుత్వాలు

## బిజెపి,టిఆర్ఎస్ పట్ల గిరిజనలు అప్రమత్తంగా ఉండాలి హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం లాల్ సింగ్ తండా గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రజలతో మమేకమై చేయి చేయి కలుపుతు ప్రజల సమస్యలను తెలుసుకుంటు గడప గడపకు వెళ్ళి గిరిజనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మౌసం చేస్తున్న తీరును వివరించి,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకి వివరిస్తు హాథ్ సే హాథ్ జోడో యాత్రను కోనసాగిస్తున్నారు.



# అంగన్ వాడీ లను టీచర్లుగా గుర్తించాలి







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అంగన్వాడీ టీచర్లుగా గుర్తించడానికి ప్రభుత్వం అనేక షరతులు పెట్టింది. దీనివల్ల కొంతమంది మినీ వర్కర్లు నష్టపోయే ప్రమాదం ఉంది. సంవత్సరాల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అనేకమంది పని భారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. ఐసిడిఎస్ కు అత్యంత ప్రమాదకరమైన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్రంలో అత్యంత వేగవంతంగా అమలు చేయాలని చూశారని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేశారని వారు తెలిపారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 సంరాల కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం చేయలేదు. పైగా 60 శాతానికి ఐసిడిఎస్కు కేంద్రం బడ్జెట్ తగ్గించింది. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలతో పాటు ఐసిడిఎస్ ద్వారా పేద ప్రజలకు అందుతున్న సేవలకు నిరంతరం తీవ్రమైన అంతరాయం కల్గుతుంది. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ఐసిడిఎస్కు ప్రమాదకరంగా మారింది. అనేక సర్వేలు, సంస్థలు, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని చెబుతున్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోవటం లేదు. పైగా ఈ అంశాలకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. 45 సం?లకు పైగా పనిచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తున్నది. 4 లేబర్ కోడ్స్ను తీసుకువచ్చి ఉన్న కొద్దిపాటి కార్మిక హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం కాలరాయాలని చూస్తున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఐసిడిఎస్ రక్షణ,అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఈ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్ ,పెరుమలపల్లి మోహన్ రావు, శీలం నరసింహారావు, తిరుమల చారి అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరి, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రమ్య కే. సుధారాధ, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాపారాణి,పద్మ, స్వరాజ్యం, జి.రమా, జల్లేపల్లి పద్మ విజయలక్ష్మి,రత్నకుమారి,మాధవి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.




# అధైర్యపడొద్దు

### రైతుల భుజ తట్టి భరోసా నింపిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**ఖమ్మం బ్యూరో (ముదిగొండ) కెరటం న్యూస్**

సాగు నీటి విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ, ప్రతీ ఎకరాకూ సాగు నీరు అందించి, కర్షకుల కండ్లల్లో ఆనందం చూస్తానని ముదిగొండ మండలానికి చెందిన రైతులకు జిల్లా పరిషత్ చైర్మన్ ింగాల కమల్ రాజు అన్నదాతలకు భుజం తట్టి భరోసా ఇచ్చారు.ముదిగొండ మండలం కృష్ణాపురం మేజర్ సాగర్ కాలువ వల్లాపురం, అమ్మపేట, గంధసిరి గ్రామాల రైతులు సాగర్ కాలువ సమస్యలు ఉన్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ని కోరగా గురువారం ఆయన నేరుగా రైతుల సమస్యలు తెలుసుకునేందుకు రైతులు, రైతు నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులతో కలిసి పంట పొలాల్లో తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



పలు సమస్యలపై రైతులు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కి వివరించగా అధికారులకు తక్షణ పరిష్కారం చూపాలి అని రైతులు ఆందోళన చెందవద్దనీ, రైతుల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతు పక్షపాతి అని తెలియజేశారు, ఈ సందర్భంగా నేరుగ సాగర్ కాల్వకు వచ్చి మా సమస్యలను తెలుసుకుని, చూసి అధికారులతో వివరించినందుకు ముదిగొండ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.





# రేపు ఉచితంగా బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి నెలా జరుగుతున్న మెడికల్ క్యాంపులో భాగంగా ఫస్ట్ టైం బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ఉచితంగా ఈ నెల మొదటి శనివారం మార్చి 4న మంచికంటి హల్ లో నిర్వహిస్తున్నట్లు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, బివికె మేనేజర్ వై శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్ కాంటినెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ రవి చందర్ టెస్టులు చేస్తారని తెలిపారు. అలాగే ప్రముఖ డాక్టర్ ఆర్థో డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి, సి భారవి, కొల్లి అనుదీప్, రావిళ్ళ రంజిత్, పి సుబ్బారావు, జెట్ల రంగారావు తదితర డాక్టర్లు పాల్గొంటారు అని తెలిపారు. రెగ్యులర్ జరిగే బిపి షుగర్ సేవలు కూడా యధాతధంగా వుంటాయని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## ధరలకు నిరసనగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



### గ్యాస్ ధరలు తగ్గించాలి : సిపిఎం

**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక పిఎస్ఆర్ సెంటర్లో సీపీఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. తొలుత స్థానిక పార్టీ కార్యాలయం నుండి పి ఎస్ ఆర్ సెంటర్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, మందడపు మురళీకృష్ణ, ఏరదేశి నరసింహారావు, కె.వి చారి, బొడ్డు(మైకు) బాబు, సామల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సభ పై రాళ్ల దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

**సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి పిలుపుమేరకు పాలేరు బస్టాండ్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి గారి నాయకత్వం లో జరిగింది, ఈ సందర్భం గా మాధవీ రెడ్డి గారు మాట్లాడుతూ మంగళ వారం జరిగిన జ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్రలో రేవంత్ రెడ్డి మీద టమాటలో కోడిగుడ్లతో టిఆర్ఎస్ పార్టీ గూండాలు దాడి చేసినందుకు ఈరోజు పాలేరు బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం కెసిఆర్ మరియు భూపాల పల్లి %ఎశ్రీఖ% గండ్రవెంకట్ రమణారెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు.రేవంత్ రెడ్డి పాదయాత్ర ఆపడం టిఆర్ఎస్ పార్టీ వల్ల కాదు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలం పెరుగుతుం డడంతో టిఆర్ఎస్ నాయకులు అడుగడుగునా రేవంత్ రెడ్డి పాదయాత్రను అడ్డుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచాలకు మోసాలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ టీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ మొదటగా దళితుని సీఎం చేస్తానని రైతులకు రుణమాఫీ చేస్తానని నిరుద్యోగులకు నిరుద్యోగ వృద్ధి ఇస్తానని మోసం చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు తొందరలోనే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రేపు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం ధరణి పోర్టర్ రద్దు చేస్తాం అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇస్తాం కౌలు రైతులకు ఎకరాకి 12,000 రూపాయలు ఇస్లాం పోడు రైతులకు పట్టాలిస్తాం ఎకరాకి 15000 పెట్టుబడి సాయం చేస్తాం కావున రేవంత్ రెడ్డి పాదయాత్ర ఆపడానికి ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా కాంగ్రెస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగే వరకు రేవంత్ రెడ్డి హత్ సే హాత్ జోడో పాదయాత్ర గడపగడపకు పాదయాత్ర చేసుకుంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక కాంగ్రెస్ పార్టీ చేపట్టే పథకాలు అందరికీ తెలిసే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హాత్ సె హాత్ జోడో పాదయాత్ర రేవంత్ రెడ్డి చేపట్టారు రేపు అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ప్రజలకు న్యాయం చేసేది కూడ కాంగ్రెస్ పార్టీ అని మాధవి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ కూసుమంచి మండల పార్టీ ఉపాధ్యక్షుడు బందారుపల్లి శ్రీను, , బత్తుల అంజయ్య, గుగులోత్ బాబు నాయక్, ఆలేటి రాం బాబు, దారా పాపారావు గంగబండ తండా బిక్సమ్ నాయక్ సుందర్ ,కిరణ్, శ్రీశేలం యాదవ్ రామ కృష్ణ కొవ్వూరు వెంకట్ రెడ్డి బాల్నే శ్రీశైలం , రాజు,, కందుల రాజా, కందుల శ్రీరాములు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలకనుగుణంగా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలి



**ఖమ్మం, కెరటం న్యూస్**

కంటి వెలుగు కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యాలకనుగుణంగా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికి కళ్ళజోళ్ల పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కంటి వెలుగు పురోగతి, సాధారణ ప్రసవాలు, క్షయవ్యాధి బాధితుల గుర్తింపుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో సాధించిన పురోగతిని, ప్రిష్కిప్షన్ కళ్లజోళ్ల పంపిణీ, వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయంకంటే ముందుగానే పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలపై గర్భిణీకి, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సూచించారు. ప్రత్యేక శిభిరాలు ఏర్పాటు చేసి క్షయవ్యాధి బాధుతులను గుర్తించి బాదితులకు అవగాహన కల్పించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. జిల్లాలో 171 హెల్త్, వెల్ నెస్ కేంద్రాలు గుర్తించినట్లు, ఇందులో 164 ప్రభుత్వ, 7 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో క్రొత్తగా మంజూరైన 53 కేంద్రాలు పోనూ, మిగతా చోట్ల పెయింటింగ్ పనులు చేపట్టి, పూర్తి చేయాలని, లోగో, ఇతర సూచనలు సమాచారం ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. బి. మాలతీ, ఉప వైద్య, ఆరోగ్యాధికారి డా. రాంబాబు, డా. సైదులు, డా. సుబ్బారావు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలపై వంట గ్యాస్ భారం




**వంటింట్లో మంటలు అంతకంతకూ పెరుగుతున్న గ్యాస్ ధరలు**

**పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి!**

**- ఖమ్మం నగరంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "మోదీ దిష్టి బొమ్మ" దగ్ధం**

**ఖమ్మం, కెరటం న్యూస్**

సామాన్యులపై మళ్ళీ పెను భారం పడిరదని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం ఖమ్మం నగరంలోని సరిత క్లినిక్ సెంటర్ వద్ద పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, మోడీ దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం జరిగింది. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసరాల ధరలన్నీ మండిపోతుంటే ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధరను పెంచటం దారుణమని విమర్శించారు. గృహ వినియోగానికి ఉపయోగించే సిలిండర్ పైన 50/-రూ.లు, వాణిజ్య వినియోగం పైన 350/- పెంచి సామాన్యులకు బిజెపి ప్రభుత్వం గ్యాస్ వాతలు పెట్టిందని విమర్శించారు. మోదీ హయాంలో 13 సార్లు గ్యాస్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. మహిళ దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు మోదీ కానుకగా దీనిని అభివర్ణించారు. రాష్ట్రాల్లో ఎన్నికలు అయిపోగానే గ్యాస్ ధరలు పెంచడం కేంద్రానికి ఆనవాయితీగా మారిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి వేగంగా గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని. ఒక సారి గ్యాస్ ధరలు పెరుగుదలను గుర్తుచేసుకుంటే బీజేపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో అంటే 2014లో రూ.414లు ఉందని, 2015లో రూ.606కు పెరిగిందని, 2016లో రూ.747కు, 2021లో రూ.819కు, 2022లో రూ.1150కు, తాజాగా 2023 మార్చి1న హైదరాబాద్ నగరం సహా వివిధ ప్రాంతాల్లో రూ.1170 దాటి



1200లకు చేరువ అయ్యిందని తెలిపారు. ఒక పక్క ఎడతెరిపి లేకుండా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి, మరో పక్క గ్యాస్ ధరలు పెంచడం సామాన్యులకు ఇబ్బందులు తెచ్చి పెడుతోందని. గతేడాది జూల్కై నుండి కాస్తంత స్థిరంగా ఉన్నట్టు కనిపించినా ఎవరూ ఊహించని విధంగా మళ్లీ కేంద్రం గ్యాస్ షాకిచ్చిందని, దీంతో వంటింట్లో గ్యాస్ మంటలు చెలరేగినట్టయిందని అన్నారు. అంతకంతకూ పెరుగుతున్న దేశ అప్పుతో పాటు తలసరి అప్పు, నిత్యావసర ధరలు కూడా అమాంతం పెరుగుతున్నాయని, ఇప్పటికే జీఎస్టీతో చాలా సరుకుల ధరలు పెరిగి కునారిల్లుతున్న దేశ జనాభాపై గ్యాస్ భారం అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. గడిచిన ఎనిమిదేండ్లుగా కేంద్ర బడ్జెట్‌లో పెట్రోల్ గ్యాస్ అధారిత సబ్సిడీలకు కేంద్రం మంగళం పాడిరదని విమర్శించారు. 2019లో లోక్‌సభ ఎన్నికల ముందు గ్యాస్ సబ్సిడీ దేశీయంగా సుమారు రూ.34వేల కోట్లుగా ఉండగా, ప్రస్తుతం రూ.5వేల కోట్లకు కుదించడం బట్టి గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తేసినట్టేనని రుజువు అవుతోందని తెలిపారు. గ్యాస్ ధరలు అంతకంతకూ పెంచుకుంటూ పోతుండటంతో చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలు గ్యాస్ కనెక్షన్ ఉన్నా రీఫిల్ నింపుకోలేని పరిస్థితులు కనిపిస్తున్నాయని, రానురాను గ్యాస్ వినియోగం కూడా చాలా వరకూ తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయని, ఒక వైపు నిత్యావసర ధరలు పెరుగుతుండటం, మరోవైపు ఆదాయ వనరులు సన్నగిల్లడంతో అనివార్యంగా పేద, మధ్య తరగతి ప్రజలు కష్టాల్లోకి నెట్టబడుతున్నారని అన్నారు. ఇక కూలి పనులకు వెళ్లే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉందని అన్నారు. ఇప్పటికే సతమతమవుతున్న సామాన్యులపై ఈ పెంపుదల భారంగా మారిందని,పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, నందిపాటి మనోహర్, యర్రా శ్రీనివాసరావు, యస్. నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఆర్.ప్రకాష్, యస్.కె.బషీర్, పట్టణ కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను, బత్తిన ఉపేందర్, జిల్లా నాయకులు మీరా, వజినేపల్లి శ్రీనివాసరావు, హిమామ్, భాగం అజిత, రమేష్, శీలం వీరబాబు, సిపిఎం కార్పోరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, జిల్లా నాయకులు నర్రా రమేష్, యం.డి.గౌస్, బీబీ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు బ్యాట్లను బహూకరించిన సర్పంచ్ తెల్లం వరలక్ష్మి

**కెరటం న్యూస్ మార్చి 2 దుమ్ముగూడెం**



మండలం పరిధి పర్ణశాల గ్రామపంచాయతీ గోవిందపురం గ్రామం లో క్రికెట్ ఆడాలని ఆశ ఉత్సవాహం ఉన్నా ఆడుకోవడానికి బ్యాట్లు లేకపోవడంతో ఎక్కడ టోన్మెంట్ నిర్వహిస్తున్న ఈ గ్రామ క్రీడాకారులు వెళ్లలేకపోతున్నారు ఈ విషయ%శీ% తెలుసుకున్న స్థానిక పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి క్రికెట్ క్రీడాకారులకు మూడు బ్యాటులను కొని బహూకరించారు ఈ సందర్భంగా క్రీడాకారులు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో బ్యాట్లు సహకరించినట్లు ఏజెన్సీ ఏజెన్సీ గ్రామాలలో ఎందరో ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం సహకారం అందకపోవడంతో బయట ప్రపంచానికి వారి ప్రతిభను చూపించలేకపోతున్నారని అన్నారు దాతలు ప్రతిపగల క్రీడాకాలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు గ కార్యక్రమంలో యువజన నాయకులు తెల్ల%శీ% హరికృష్ణ యువకులు కొమరం గజేందర్ కురసం సమ్మయ్య గోవిందపురం యువకులు పాల్గొన్నారు